
- ఆఫీస్ పని వేళల్లోనే ఇక ఈడీ విచారణ
- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి సోదరుడి అరెస్ట్
- కెనడాలో భారత దౌత్యవేత్తలపై నిఘా
- గడ్డం తీస్తేనే ప్రేమిస్తాం: ఇండోర్ యువతులు
- కర్ణాటకలో 5 గ్యారెంటీలకు కొత్త కొర్రీలు

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

**చెప్పింది చేస్తరా? కోర్టుకు వస్తరా?**

ఇంజినీరింగ్ సీట్లను పెంచుతారా? లేదా?

లేకుంటే కోర్టుధిక్కార చర్యలు తప్పవు

ప్రభుత్వానికి హైకోర్టు హెచ్చరిక

› 8


ఆదివారం SUNDAY 20.10.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 115 ‖ వెల (Price) రూ.8.00

తదియ

ఆదివారం, సూర్యోదయం: 6-10, సూర్యాస్తమయం: 5-51. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: తదియ ఉదయం 6-47 వరకు, తదుపరి చవితి తెల్లవారుజామున 4-18 వరకు. నక్షత్రం: కృత్తిక ఉదయం 8-32 వరకు, తదుపరి రోహిణి. వర్జ్యం: రాత్రి 11-25 నుంచి రాత్రి 12-54 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-22 నుంచి సాయంత్రం 5-48 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-16 నుంచి సాయంత్రం 5-03 వరకు. అమృతకాలం: ఉదయం 6-20 నుంచి ఉదయం 7-47 వరకు. సంకష్టహర చతుర్థి, చంద్రోదయం రాత్రి 8-18 గంటలకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


- మెదక్ రైతు ఆగ్రహజ్వాల



# రైతుబంధుకు రాంరాం

## వానకాలానికి లేదు.. వ్యవసాయ మంత్రి తుమ్మల ప్రకటన

**సబ్ కమిటీ తేల్చినాకే యాసంగిపై నిర్ణయం**

**భగ్గుమన్న రైతులు.. పలు జిల్లాల్లో ఆందోళన**

**ముఖ్యమంత్రి రేవంత్ దిష్టిబొమ్మల దహనం**

**నేడు అన్ని మండల కేంద్రాల్లో నిరసనలు**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు**

*రైతు భరోసా రబీ నుంచి అని చెప్పానుగా. సబ్ కమిటీ రిపోర్ట్ రాగానే వచ్చే యాసంగికి ఇస్తాం. వానకాలం రైతు భరోసా లేదు. హామీ ఇచ్చినట్టుగా ఎకరానికి రూ.7500 చొప్పున.. పంట వేసిన రైతులకు మాత్రమే ఇస్తాం.* - ప్రెస్‌మీట్‌లో తుమ్మల



హైదరాబాద్, అక్టోబర్ 19(నమస్తే తెలంగాణ): ప్రస్తుత వానకాలం సీజన్‌కు రైతుభరోసా పెట్టుబడి సాయం ఇవ్వడంలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. సబ్ కమిటీ రిపోర్ట్ రాగానే వచ్చే పంట కాలానికి అంటే యాసంగికి పెట్టుబడి సాయం ఇస్తామని తేల్చిచెప్పారు. శనివారం

› 11వ పేజీలో



### రేవంత్‌రెడ్డికి ధనదాహం

హామీల అమలుకు డబ్బుల్లేవుగానీ మూసీకి లక్షన్నర కోట్లు ఎక్కడివి?

రైతులను ముంచిన సర్కార్‌ను వదిలిపెట్టం

ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆగ్రహం

› 11

## అశోక్‌నగర్ టు తెలంగాణ సచివాలయం

# సర్కార్‌పై గ్రూప్ మార్చ్

### దద్దరిల్లిన హైదరాబాద్.. విద్యార్థుల ఈడ్చివేత.. వీపులపై విరిగిన లాఠీ



శనివారం సెక్రటేరియట్ వద్ద గ్రూప్స్ అభ్యర్థులు నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నేత ప్రవీణ్‌కుమార్ తదితరులు

- సచివాలయం ముట్టడి.. అట్టుడికిన అశోక్‌నగర్
- లోయర్ ట్యాంక్‌బండ్ మీదుగా భారీ ర్యాలీ
- వేలాది మందితో సెక్రటేరియట్ ముట్టడి
- అండగా నిలిచిన బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నేతలు
- బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులు, విడుదల
- 'నన్ను కార్లో వెయ్'.. బండి వ్యాఖ్యలు వైరల్
- **జీవో 29 ప్రకారమే పరీక్ష.. రేవంత్ మంకుపట్టు**
- **నేడు మంత్రుల ప్రెస్‌మీట్.. అభ్యర్థులకు బుజ్జగింపు!**

హైదరాబాద్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 29ని రద్దు చేయాలని, గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున తరలివచ్చిన గ్రూప్-1 అభ్యర్థులు సచివాలయాన్ని ముట్టడించారు. శుక్రవారం నుంచే అశోక్‌నగర్ చౌరస్తాలో ఆందోళనకు సిద్ధమైన అభ్యర్థులపై పోలీసులు లాఠీచార్జి చేసి బీభత్సం సృష్టించారు. ఈ సమాచారంతో వివిధ జిల్లాల నుంచి వేలాది మంది శనివారం తెల్లారేసరికి అశోక్‌నగర్ చౌరస్తాకు చేరుకున్నారు. తొలుత

› 3వ పేజీలో

- సచివాలయం సాక్షిగా గళమెత్తి..



- కన్నీటి వేదన





### అభ్యర్థులు టెర్రరిస్టులా?

హక్కుల కోసం రోడ్ల మీదికొస్తే లాఠీలు, బూట్లతో తొక్కుతరా?

వారిని రెచ్చగొట్టి గద్దెనెక్కి వదిలేస్తవా?

రేవంత్‌రెడ్డీ.. దమ్ముంటే ఇప్పుడు సెక్యూరిటీ లేకుండా అశోక్‌నగర్ వెళ్లు

విద్యార్థుల ఆర్తనాదాలతో అశోక్‌నగర్ దద్దరిల్లుతున్నా మంత్రులకు పట్టదా?

సిద్దిపేట ప్రెస్‌మీట్‌లో హరీశ్‌రావు

› 10

## ఇది మన తెలంగాణేనా?

### మహిళపై సామూహిక లైంగిక దాడి

**నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దారుణ ఘటన**

› 13

**ఆటోడ్రైవర్ నమ్మించి అఘాయిత్యం**

**పోలీసుల అదుపులో నిందితులు**

### ఇద్దరు చిన్నారుల కిడ్నాప్

**నిజామాబాద్ జీజీహెచ్ నుంచి బాలుడు, హుజూరాబాద్‌లో బాలిక అపహరణ**

**పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదులు.. కేసులు**

**నిందితుల కోసం పోలీసుల వేట**

› 13





### ముత్యాలమ్మ గుడి ఉద్రిక్తం.. అలజడి

రణరంగంగా మారిన 'సికింద్రాబాద్ బంద్'

ఆందోళనకారులు, పోలీసుల మధ్య ఘర్షణ

పోలీసులపైకి రాళ్లు విసిరిన ఆందోళనకారులు

బంద్‌తో స్థానికంగా కర్ఫ్యూ వాతావరణం

› 8

# చిన్న సైజు చేప పిల్లలు మాకొద్దు

### మంథనిలో మత్స్యకారుల ఆందోళన

మంథని, అక్టోబర్ 19: 'చిన్న సైజు చేప పిల్లలు దేనికి? ఆగస్టులో పంపిణీ చేయాల్సిన చేప పిల్లలను.. కాలందాటిపోయిన తర్వాత ఇప్పుడు ఇస్తరా? ఇవి చెరువుల్లో బతుకుతయా? కప్పలు, పాములకు ఆహారం అయితయి. ఈ విత్తనాలు మాకు అక్కర లేదు' అంటూ పెద్దపల్లి జిల్లా మంథనిలోని మత్స్యకారులు శనివారం ఆందోళన చేశారు. చేప పిల్లలను వెనక్కి పంపి నిరసన తెలిపారు. మంథని మండలంలో 13 సొసైటీల పరిధిలోని చెరువుల్లో వేసేందుకు 2 లక్షల చేప పిల్లలను అధికారులు తీసుకొచ్చారు. వాటిని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా చైర్మన్ కోలిపాక నర్సయ్య, జిల్లా డైరెక్టర్ పోతరవేన క్రాంతికుమార్ పరిశీలించి తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. చేప పిల్లలు చాలా చిన్నగా ఉండటంతో వీటిని ఏం చేసుకోవాలని అక్కడే ఉన్న మత్స్యశాఖ అధికారులను నిలదీశారు. మత్స్యకారుల జీవితాలతో ఆడుకోవద్దంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. జూలై నెలలో ఇవ్వాల్సిన చేప పిల్లలను అక్టోబర్ 20న పంపిణీ చేసేందుకు తీసుకొచ్చారని మండిపడ్డారు. కాలం దాటిపోయాక పంపిణీచేస్తే ఇప్పటికే చెరువులో ఉన్న పెద్ద చేపలకు ఆహారంగా మారడం తప్ప మత్స్యకారులకు ఎలాంటి ఉపయోగం ఉండదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నాణ్యమైన చేప పిల్లలను సకాలంలో పంపిణీ చేయాలని, లేదంటే మత్స్యకారులకు నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు.





చిన్న సైజు చేప పిల్లలు పంపిణీ చేయడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్న మత్స్యకారులు, మంథనిలో పంపిణీకి వచ్చిన చిన్న సైజు చేప పిల్లలు



తాళాలు పగులకొట్టి డబుల్‌బెడ్‌రూం ఇండ్లల్లోకి వెళ్తున్న లబ్ధిదారులు



తమకు కేటాయించిన ఇండ్లను శుభ్రం చేస్తున్న లబ్ధిదారులు

# డబుల్ ఇండ్లకు వెంటనే పట్టాలివ్వాలి

### కాంగ్రెస్ సర్కారుపై నిరుపేదల నిరసన.. తాళాలు పగులగొట్టి లబ్ధిదారుల గృహప్రవేశం.. భూపాలపల్లి భాస్కర్‌గడ్డలో వంటా వార్పు

కృష్ణకాలనీ, అక్టోబర్ 19: బీఆర్ఎస్ పాలనలో పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ లబ్ధిదారులకు కేటాయించలేదు. దీంతో విసుగెత్తిన నిరుపేదలు తాళాలు పగులగొట్టి గృహప్రవేశాలు చేశారు. ఈ ఘటన శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగింది. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు భాస్కర్‌గడ్డలో 2020లో నాటి బీఆర్ఎస్ సర్కారు పేదల కోసం 416 డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించింది. 2023 అక్టోబర్‌లో లబ్ధిదారులను ఎంపిక చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇండ్ల పట్టాల్వికపోవడంతో విసుగెత్తిన లబ్ధిదారులు శనివారం వారికి కేటాయించిన ఇండ్ల తాళాలు పగులకొట్టి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అక్కడే వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు నూతి రమేశ్, బండి కుమార్, తాటికొండ సమ్మక్క మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం 2020లో భాస్కర్‌గడ్డలో 416 డబుల్ ఇండ్లు నిర్మించిందని, జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో అధికారులు సర్వే చేసి 392 మంది పేదలను ఎంపిక చేశారని తెలిపారు. అనంతరం డ్రా పద్ధతిలో ఇంటి నంబర్లు కేటాయించారని చెప్పారు. అంతలోనే అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో ఇండ్ల పట్టాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. కొందరు స్థానిక ఎమ్మెల్యేకు తప్పుడు సమాచారం ఇవ్వడంతో ఇండ్ల పట్టాలివ్వడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎమ్మెల్యేను సైతం కలిసి తమ సమస్యను వివరించగా రీసర్వే చేయించారని, అయినా ఇండ్లను కేటాయించకపోవడంతో చేసేదేమీ లేక తాళాలు పగులకొట్టి ఇండ్లలోకి వచ్చామని తెలిపారు. ఇప్పటికైనా తమ సమస్యను స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ పరిశీలించి ఇండ్ల పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

### ఐఏఎస్ అమోయ్‌కుమార్‌కు ఈడీ నోటీసులు

అబ్దుల్లాపూర్‌మెట్ భూముల అన్యాక్రాంతంపై 22 లేదా 23న విచారణ

› 13

# గోల్‌మాల్.. మూసియోల్

**మూసీ పేరిట సర్కార్ విదేశీ యాత్ర**

**20 మందితో నేడు సౌత్ కొరియా టూర్**

**సియోల్‌లో 'చుంగ్ గై చున్' సందర్శన**

**మూసీ-చుంగ్ వాగుకి మధ్య పలు తేడాలు**

**గతంలో 'థేమ్స్'.. ఇప్పుడు సియోల్ పేరిట రేవంత్ ప్రభుత్వం ఆర్భాటం**

**సమస్యల నుంచి దృష్టి మళ్లింపుకేనా?**

*సీఎం రేవంత్ గారూ... 'చుంగ్ గై చున్' వాగు చూడటం కోసం కోట్లు ఖర్చు పెట్టి సియోల్ వరకు వెళ్లడం ఎందుకు?? ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు.. వాగు పునరుజ్జీవ క్రమం మొత్తం తెలిసిపోతుంది.*

› 7



### మూసీ వద్ద మూడేండ్లు ఉంటా

- సీఎం చెప్పినట్టుగా కూల్చివేతలు ఆపేస్తారా?
- పేదలను ఆగం చేస్తే చూస్తూ ఊరుకోబోం
- సీఎం కుర్చీ కావాలంటే చందాలిస్తాం: కేటీఆర్
- నాగోల్ ఎస్టీపీని సందర్శించిన పార్టీ బృందం

› 7